

అర్హులైన గ్రామ సేవకులకు ఉద్యోగోన్నతులు కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి-కడప అర్బన్

గ్రామ సేవలకు సమస్యలను పరిష్కరించాలని సిఐటియు వైఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం ఎపి గ్రామ సేవకుల సహాయకుల సంఘం సిద్ధవటం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ సేవకులు తాతల ముత్తాతల కాలం నుంచి పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి ఎన్నికల్లోనూ గ్రామ సేవకుల పాత్ర కీలకమైందని తెలిపారు. అలాంటి వారికి ఎన్నికల్లో చాలామందికి డబ్బులు ఇవ్వలేదన్నారు. నామినీలగా గుర్తించాలన్నారు. అర్హులైన వారందరికీ ప్రమోషన్స్ ఇవ్వాలని వారు కోరారు స్థానికంగా గ్రామ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కొత్తగా ఎన్నికైనటువంటి ప్రభుత్వం విఆర్ఎ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విఆర్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి వెంకటసుబ్బయ్య సుధాకర్, కిషోర్, రమణ పాల్గొన్నారు.

జడ్‌పి పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి- రాయచోటి

నూతనంగా ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ అయ్యి కొత్త డిడిఒ కోడ్లు కేటాయించబడిన పాఠశాలల ఉపాధ్యాయుల పిఎఫ్, వారి వ్యక్తిగత ఖాతా లలో జమ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.జాబీర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సహాయ ఖజానా అధికారి ఖాదర్‌వలీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటి ఎఫ్ నాయకులు మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా పలు ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్పు చేస్తూ ఆయా పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేశారని చెప్పారు. సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను డిడిఒలుగా అధికా రమిస్తూ కొత్త డిడిఒ కోడ్లను కూడా రాష్ట్ర ఖజానా శాఖ వారు కేటాయించారని అన్నారు. 2023 జూన్ నుంచి ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతభత్యాల బిల్లులు చేసే సందర్భంలోనే సదరు ఉపాధ్యాయుల పిఎఫ్ సొమ్మును మినహాయించి ఆయా వివరాలను సంబంధిత ఖజానా శాఖ వారి ద్వారా జిల్లా పరిషత్ కార్యాలయానికి పంపించినా ఇంతవరకు ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలలో పిఎఫ్ జమ కాలేదని తెలిపారు. జిల్లా పరిషత్ సిబ్బందిని అడిగితే కొత్త ఉన్నత పాఠశాలల డిడిఒ కోడ్లు తమ కార్యాలయ పరిధిలోని ఆన్‌లైన్‌లో ఇంతవరకు చూపించడం లేదని, ఇది ఖజానా శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారని చెప్పారు. గత సంవత్సరం జూన్ నెల నుండి వందలాది ఉపాధ్యాయుల రూ.లక్షలాది పిఎఫ్ సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలలో జమ అయ్యేటట్లు సాంకేతికపరమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయ ఆన్‌లైన్‌లో ఉపాధ్యాయుల వివరాలు పొందుపరచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాయచోటి మండల ప్రధాన కార్యదర్శి సి రాజా రమేష్, మండల సహా అధ్యక్షులు రెడ్డి బసయ్య, సీనియర్ నాయకులు ఎన్. శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఖజానా అధికారికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

నిత్యావసర సరుకులు పక్కాగా పంపిణీ చేయాలి

- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు నిత్యవసర వస్తువులు పక్కాగా పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్‌డిఒలు, తహశీల్దార్లతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలన్నారు. గోడౌన్‌ల నుంచి రేషన్ షాపులకు సరుకు రవాణా వేగవంతంగా పూర్తి చేసి జులై 1వ తేదీ నుంచి సరుకుల పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు. రేషన్ షాప్ డీలర్లు ఖాళీగా ఉన్నట్లయితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకుని సరుకులు పంపిణీ చేపట్టాలన్నారు. ఎండియు వాహనాల డ్రైవర్లు, ఆపరేటర్ పోస్టులు ఖాళీలు ఉన్నట్లయితే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకుని సరుకుల పంపిణీకి ఆటంకం లేకుండా పంపిణీ శాతాన్ని పెంచాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహి స్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవ నోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైనందున అవస రమైన విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్ వంటి సర్టిఫికెట్ల జారీ పెండింగ్ లేకుండా వెంటనే జారీ చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సేవలను వేగవంతం చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి సదుపాయం కల్పించాలని ఆర్‌డబ్ల్యుఎస్. అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి వరకూ ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిఎస్ఒ రఘురాం, డ్వామా పీడీ మద్దిలేటి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

కేసుల్లో పురోగతి సాధించాలి

- నెలవారి నేర సమీక్షలో ఎస్‌పి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి కృష్ణారావు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

కేసుల్లో నాణ్యమైన పురుగోతి సాధించి పరిష్కరించాలని ఎస్‌పి బి.కృష్ణారావు అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషనుల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రత్యేకించి పలు కేసులు, గ్రేవ్ కేసులు, పీడీ యాక్టు, ఇతర అంశాలపై సమీక్షించారు. తొలుత కొత్త చట్టాలపై భారతీయ న్యాయ సంస్థ, భారతీయ నాగరిక సురక్ష సమితి వంటి వాటిపై పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. కోర్టులో స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా కేసుల లోని నిందితులకు తగిన శిక్షపడే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. తీవ్ర నేరాల కేసుల లోని వారిపై నిరంతర నిఘా ఉంచి, యాక్టీవ్ గా ఉన్న వారిని బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా కేసుల్లోని నిందితులకు తగిన శిక్షపడేలా కృషి చేయాలన్నారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసి చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యక్రమాలను కట్టడి చేయాలని పేర్కొన్నారు. హత్య, రేప్, ఫోక్సో, ప్రాపర్టీ, గంజాయి మున్నగు గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు, ముద్దాయిలు అరెస్టులపై సర్కిల్ వారీగా పోలీసు అధికారులను ఆరా తీసి, అపరిష్కృతంగా ఉన్న గ్రేవ్ కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పురోగతి సాధించి పరిష్కరించాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయో గించాలని, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చూడాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు అధికారులు నేరం చేసిన వ్యక్తిని గుర్తించి, వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు. తరచుగా దొంగతనాలు, దారి దోపిడీలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సంబంధిత డిఎస్‌పిలు ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులను పెంచి నేరాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఫోక్సో కేసులకు సంబంధించిన ముద్దాయిలను కేసు నమోదు చేసిన వెంటనే అరెస్టు చేయాలి, ఎట్టి పరిస్థితులలో కూడా పెండింగ్ ఉండరాదని పేర్కొన్నారు. డిఎస్‌పిలు ప్రతి వారంలో ఒకరోజు తమ సబ్ డివిజన్ పరిధిలోని ఫోక్సో కేసుల స్థితిగతులపై సమీక్ష చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహన తనిఖీలు చేపట్టి చలానాలు విధిస్తూ వాహ నదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా చేయాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌పై దృష్టి సారించాలని, రాత్రి గస్తీ పెంచి ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా ఉంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, చోరీ సొత్తు రికవరీ పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహ పూర్వకంగా మెలగాలని, వారి సమస్యలను ఓపికగా విని, చట్ట పరిధిలో న్యాయం చేయాలని, ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకం కలిగే విధంగా సేవలు అందిం చాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్‌పి డాక్టర్ వి.బి.రాజ్ కమల్, డిఎస్‌పిలు, ఎఆర్ డిఎస్‌పి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అభ్యర్థులందరూ ధ్రువీకరణ పత్రం పొందాలి



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి నాగరాజు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు 2024లో పోటీచేసిన అభ్యర్థులందరూ వారి తుది వ్యయ రిజిస్టర్‌లను తప్పనిసరిగా సమర్పించాలని ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఆయన ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్‌తో కలిసి ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, అభ్యర్థుల ప్రతినిధులతో అభ్యర్థుల తుది వ్యయ రిజిస్టర్‌లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ సహాయ సహకారాలతో ఎన్నికల వ్యయ పరిశీలన ప్రక్రియ సాఫీగా జరిగిందన్నారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు భారత ఎన్నికల సంఘం అన్నమయ్య జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులకు అభ్యర్థుల తుది వ్యయ రిజిస్టర్‌లను ఏ విధంగా సమర్పించాలో అభ్యర్థుకు, వారి ప్రతినిధులకు వివరించారు. తుది వ్యయ రిజిస్టర్‌లను సమర్పించకపోతే తర్వాత జరగబోయే పరిణామాల గురించి వారికి వివరించారు. అలాగే ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్ మాట్లాడుతూ త్వరలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అన్నమయ్య జిల్లాకు రానున్న నేపథ్యంలో అభ్యర్థులు వారి తుది వ్యయ రిజిస్టర్‌లను ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించి వారి దగ్గర నుంచి సంబంధిత సర్టిఫికెట్లను పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు, పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన వ్యయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు మంత్రి 'మండిపల్లి' రాక

ప్రజాశక్తి-రాయచోటి

రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం జిల్లా కేంద్రం రాయచోటికి విచ్చేయ నున్నట్లు కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 4.10 గంటలకు కుప్పం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 6.10 గంటలకు రాయచోటి జిల్లా కేంద్రం చేరు కుని క్యాంపు కార్యాలయంలో బస చేస్తారు. తదుపరి నిర్ణయించబడే కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణ పారిశుధ్యం నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం, నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన శానిటేషన్ అధికారులు, కార్యదర్శులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర జిల్లాల్లో డేయేరియా వంటివి ప్రభళుతున్న నేపథ్యంలో అన్ని ప్రత్యేక పారిశుధ్య పనులు, బ్లీచింగ్, పిచికారీ చేపట్టాలని ఆదేశించారు. ఈ 100 రోజులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య దినాలుగా తీసుకొని పట్టణంలోని ప్రతీ వీధిలో బ్లీచింగ్, దోమల నివారణ మందులు స్ప్రే చేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.జిల్లా కేంద్రం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం కనుక ప్రజల నుండి వచ్చే శానిటేషన్, ఇతర సమస్యలు త్వరితగతిన పరిష్క రించాలని సూచించారు. సిబ్బంది, కార్మికులు తప్పక సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండయ్య, వార్డు శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.



పారిశుధ్యంపై సిబ్బందితో సమీక్షిస్తున్న కమిషనర్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఎస్‌టియు నాయకులు

జిఒ 117ను రద్దు చేయాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రభుత్వ ప్రాథమిక విద్యా రంగానికి గొడ్డలిపెట్టుగా మారిన జిఒ117ను రద్దు చేయాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు ఎస్‌టియు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ విన్నవించారు. మంగళవారం స్థానిక ఎస్‌టియు భవన్‌కు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. దానికి అనుగుణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని రద్దుచేసి ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పాత పద్ధతిలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయాలని తద్వారా విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచవచ్చునని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు, ఉర్దూ మాధ్యమాలను కూడా కొనసాగించాలన్నారు. వీలైనంత వేగంగా కోర్టు కేసులకు ఆస్కారం లేకుండా మెగా డిఎస్‌సిలో నియామకాలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి కోరారు. ఉపాధ్యాయుల బోధనకు అవసరమైన యాప్‌లను మాత్రమే పెట్టి, అవసరం లేని యాప్‌లను తొలగించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎస్‌టియు నాయకులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గంటామోహన్, పోకల మధుసూదన్, కడియాల మురళి, రాజారెడ్డి, నరసింహులు, ఆర్.వి.రమణ, శేఖర్‌రెడ్డి, రమేష్ బాబు, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పిహెచ్‌డి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎపిఆర్‌సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు పిహెచ్‌డి ప్రవేశాల ప్రక్రియ రెండో రోజు మంగళవారం కొనసాగింది. మ్యాథమెటిక్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు హాజరయ్యారు. వైవీయూతోపాటు రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల సబ్జెక్ట్ నిపుణులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య ఇంటర్వ్యూలు జరిగే తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైవీయూ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ 26న గణితం, 27న సైకాలజీ సబ్జెక్టుకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.



మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

దోమల నివారణకు కృషి చేయాలి : డాక్టర్

ప్రజాశక్తి-పీలేరు

దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ తెలిపారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రేగళ్లులో పిహెచ్‌సి వైద్య బృందం అవగాహనా ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నెల నుండి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఇప్పటి నుంచే నివాస ప్రాంతాల్లో పారిశుధ్యం పట్ల శ్రద్ధ తీసుకుని దోమ కాటు ద్వారా సంభవించే మలేరియా, డెంగీ లాంటి వ్యాధులు, నీరు, ఆహారం కలుషితం వల్ల వచ్చే నీళ్ల విరోచనాలు మొదలగు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. నీరు నిలువ ఉండే ప్రాంతాలు దోమల ఆవాస స్థావరాలని చెప్పారు. నివాస ప్రాంతాల్లో నీటి నిలువలు అరికట్టాలని, ప్రతీ ఫ్రైడేని డ్రైడేగా పాటించాలని, దోమ కాటుకు గురి కాకుండా పడుకునే సమయంలో దోమ తెరలు వాడుకోవాలని, సచివాలయ సిబ్బంది సహాయం తీసుకుని ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించుకోవాలని పేర్కొన్నారు. నీటిని క్లోరినేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు వంటి చోట దోమల నివారణకు పిచికారి చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ శైలజ మోహన్, సిహెచ్‌ఒ జయలక్ష్మి, హెచ్ఇ ఉషారాణి, సూపర్వైజర్లు రమాదేవి, చిన్నప్ప, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన 'చమర్తి'



లోకేష్‌తో జగన్మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్య, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్‌ను టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు మంగళవారం ఉండవల్లిలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని లోకేష్ సూచించినట్లు తెలియజేశారు.

మంత్రి గుమ్మడి సంధ్యారాణికి రెడ్డయ్య శుభాకాంక్షలు

ప్రజాశక్తి - రాయచోటి

ఆంధ్ర ప్రదేశ్ స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గుమ్మడి సంధ్యారాణిని అన్నమయ్య జిల్లా టిడిపి ఎస్‌సి, ఎస్‌టి సెల్ అధ్యక్షులు అమావాస్య రెడ్డయ్య మంగళవారం అమరావతిలో మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎస్‌టి సామాజిక వర్గం స్థితిగతులను ఆమెకు వివరించారు. అంతేకాక ఎస్టి సామాజిక వర్గానికి కచ్చితంగా న్యాయం చేయాలని ఆమెను ఆయన కోరారు. ఆయనతో పాటు మనోహర్ నాయక్, మొగిలి శ్రీనివాసులు పాల్గొన్నారు.



సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలు అందజేస్తున్న నాయకులు

ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని టిడిపి నేత జంషీర్ బాషా తెలిపారు. మంగళవారం స్థానిక 28వ వార్డులోని సచివాలయంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషాల చిత్రపటాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జంషీర్ బాషా మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలు ఏ సమస్యపై వచ్చారో పలుమార్లు కార్యాలయానికి తిప్పుకోకుండా వెను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పనివేళల్లో ఖచ్చితంగా అందుబాటులో ఉండాలన్నారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పథకాలపై అవగాహన కల్పిస్తూ చేరువ చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి గౌస్ ఆజాం, నాయకులు మార్వారి దేవేంద్ర అలియాస్ చిన్ని, సహజీవన్ బాబు, శేషాచలపతి నాయుడు, శ్రీనివాసులు, అఫ్రోజ్, నౌషాద్, నాసిర్, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే

- మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ యువరాజ్



రక్తదానం చేసిన విద్యార్థులు, అధ్యాపకులతో ప్రిన్సిపల్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రక్తదానం.. ప్రాణదానంతో సమానమని మిట్స్ ప్రిన్సిపల్ యువరాజ్ తెలిపారు. మంగళవారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కళాశాలలో ఎన్‌టిఆర్ ట్రస్ట్ తిరుపతి వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత, అవసరమన్నారు. రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానమని తెలిపారు. ఇదొక నిస్వార్థమైన సేవతో పాటు సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని తెలియజేశారు. దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలి కాబట్టి అర్హులైన వారి సంఖ్య కూడా తక్కువగా ఉంటోందన్నారు. గణాంకాల ప్రకారం మన దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం ఉందన్నారు. అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తుండడానికి పలు కారణాలు ఉండొచ్చన్నారు. రక్తదానం చేయడం వల్ల తమ ఆరోగ్యానికి ఏదైనా హాని జరుగుతుందేమో అన్న అపోహ కొంత మందిలో ఉండొచ్చు కాని అది అవాస్తవమని పేర్కొన్నారు. నిజానికి రక్తదానం వల్ల రక్తదాతకు పలు రకాల ఆరోగ్య ప్రయో జనాలు చేకూరుతాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు కలిపి ఎంతో ఆసక్తితో 60 మంది రక్త దానం చేసారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న చౌదరి, డాక్టర్ బద్రి, ఎన్‌టిఆర్ ట్రస్ట్ డాక్టర్ చెన్నయ్య, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేస్తున్న చంద్రశేఖర్ నాయక్

ప్రతి విద్యార్థికి విద్యా సామగ్రి అందాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రి ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అందాలని జిల్లా ఎఎల్ఎస్‌సిఒ అధికారి చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వచ్చిన స్టూడెంట్ కిట్ పంపిణీ ప్రక్రియను ఎంఆర్‌సి భవనంలో మంగళవారం అయన తనిఖీ చేశారు. ఎంఇఒలు పద్మావతి, నారా యణల నుంచి పాఠశాలల నిర్వహణ, విద్యా సామగ్రి పంపిణీ వంటి వివరా లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డివారిపల్లి జడ్‌పి హైస్కూల్, బండ్లపై ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శిం చినట్లు తెలి పారు. మండలంలో 2963 మంది విద్యార్థులకు వచ్చిన విద్యా సామగ్రిని ఆయా పాఠశాలలకు పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాల లను మరింత బలోపేతం చేయడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. బడి మానేసిన పిల్లలను గుర్తిం చి, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు పద్మావతి, నారాయణ, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన దంపతులకు పరామర్శ

ప్రజాశక్తి - నందలూరు

మండలంలోని నాకినేని పల్లె గ్రామపంచాయతీకి చెందిన టిడిపి నాయకులు, సైంటిస్ట్ గణపతి శంకర్ దంపతులను మంగళవారం మాజీ జడ్‌పిటిసి సభ్యులు, జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ లు కడప లోని ఆయన స్వగృహంలో పరా మర్శించారు. ఆదివారం రాయచోటి వద్ద కారు ప్రమాదం జరిగి దంపతు లిద్దరికీ గాయాలయ్యాయి. గాయం నుంచి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

నగర పంచాయతీ పనితీరు అభినందనీయం

- మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ ఆర్.డి.పి.ఎస్ మూర్తి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

బి.కొత్తకోట నగర పంచాయతీ పనితీరు అభినందనీయమని మున్సి పల్ రీజినల్ డైరెక్టర్ ఆర్.డి పి.ఎస్.మూర్తి పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణలో పారిశుధ్య పనులు నిర్వహణ, పంచాయతీ ఆదాయ వనరులను సకాలంలో వినియోగించుకున్నారని అన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా అకౌంటు అవ సరం మేరకే వినియోగిస్తూ గతంతో పోల్చుకుంటే చాలా మెరుగుపడిందని కమిషనర్ పి.ఆర్ మనోహర్‌ని అభినందించారు. పుంగనూరు, మదనపల్లి పర్య టనలో భాగంగా బి.కొత్తకోట పంచాయతీకి విచ్చేశానని గతంలో విజిట్ చేసిన ఇప్పుడు కమిషనర్ పనితీరు చాలా బాగుందని అభినందించారు. భవిష్యత్తులను ఇదే తరహాలో పనిచేసే నగర్ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో ప్రభుత్వం అమలుపరుతున్న నేను బడికి పోతా కార్యక్ర మంలో భాగంగా బడి ఈడు పిల్లలని బడిలో చేర్పించాలని ఎంఇఒ త్యాగరాజు కోరారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో మండల కమి టీతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ త్యాగరాజు మాట్లాడుతూ పాఠశాల హెచ్ ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు సిఆర్‌పిలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సమన్వయంతో గ్రామాలలో పర్యటించాలన్నారు. బడిఈడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో చర్చించి బడిలో చేర్పించాలన్నారు. గ్రామాలలో చైతన్య కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. బడి ఈడు పిల్లలని జులై నెల 12వ తేదీ లోపు వంద శాతం బడిలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమా వేశంలో తహశీల్దార్ బహ్మయ్య, ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఎఇఒ-2 నాగ సుబ్బ రాయు డు, పాఠశాల హెచ్‌ఎంలు, అంగన్వాడీ, సూపర్వైజర్లు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.



మీసేవ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎల్‌డిఒ లక్ష్మిపతి

అధిక రుసుం వసూలు చేస్తే చర్యలు : డిఎల్‌డిఒ

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని మీసేవలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుం కన్నా అధిక మొత్తంలో వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని డిఎల్‌డిఒ లక్ష్మిపతి పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని మీసేవ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు మీసేవలో ప్రతి ఒక్క దానికి రిజిష్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. మీసేవ లో ఇకనుంచి ప్రభు త్వం వివిధ పథకాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో పంచా యతీ కార్య దర్శి జనార్థన్, మీసేవ నిర్వాహలు సుభాహన్, రఫీ పాల్గొన్నారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

మండంలోని ఎన్ఒ పల్లి గ్రామ సచివాలయంను డిఎల్‌డిఒ లక్ష్మిపతి ఆకస్మికంగా తనిఖీ చెశారు. కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ వారంలో ఒక్కరోజు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని సచివాలయం పరిధిలోని వివిధ సమస్య లపై చర్చిలాని, గ్రామాలల్లో పారిశుధ్యం, పై ప్రతేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు కాలుషతం కాకుండా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి లు ఖాదర్‌బాషా, ప్రసన్న లక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భవాని, సర్వేర్ రెడ్డెమ్మ, డిజిటల్ అసిస్టెంట్ సాయి, అగ్రికల్చర్ అసిస్టెంట్ మల్లికార్జున నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్, వెటర్నరీ అసిస్టెంట్ భవ్య, ఎఎన్ఎం కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజ రాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి రాయచోటి వారి కోర్టులో

O.S.No. 2/2023

సాదు చంద్రమోహన్‌రెడ్డి, S/o. సాదు కొండారెడ్డి, వయస్సు 45సంllలు, రెడ్డివారిపల్లి, H/o మాసాపేట గ్రామం, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా. **...వాది**

Vs

వేట రెడ్డి విజయబాబు, S/o శివశంకర్, వయస్సు 40సంll లు, గుట్టపల్లి కస్పా మరియు గ్రామం, సంబేపల్లి మండలం, అన్నమయ్య జిల్లా. **...ప్రతివాది**

సమను/ నోటీసు

పై నెంబరు దావాలోని వాది అయిన సాదు చంద్రమోహన్ రెడ్డి, ప్రతివాది పేట రెడ్డివిజయబాబు అయిన మీ పైనా ఆస్థి విషయమై దావా దాఖలు చేసియున్నారు. ఇందులో ప్రతివాది అయిన మీరు కోర్టు వారి సమను కు అందనందు వలన యిందుమూలముగా తెలియజేయడం ఏమనగా, ప్రతివాది అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేది: 08.8.2024న ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గానీ, వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకోవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మాణించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

తేది: 08/8/2024

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

వై. రమేష్‌రెడ్డి, బి.ఎ.,బి.యల్.,
వాదితరపు న్యాయవాది,
రాయచోటి.

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE : RAYACHOTY

O.S.No. 26/2022

1. Nizam Khan and others.

...Petitioners/Plaintiffs

Vs

8. Sangaraju Srinivasaraju, S/o Narayana Raju, 49 years, yerramrajugiri palli, hamlet of vadiveedu, veeraballi mandal.

...Respondent/Defendant

NOTICE TO RESPONDENT 8/ DEFENDANT 8

Whereas the above Plaintiff filed the suit against the defendants for division of suit schedule property with metes and bounds and the said suit stands posted to 26/06/2024 at 10.30 AM for defendants no.8 appearance. If the defendant no.8 fails to appear the matter will be decided ex-parte.

K.KRISHNA MURTHY, B.A., B.L.
Advocate for the petitioner/ plaintiff
KADAPA
Cell: 8008229351.

దళారుల వ్యవస్థలో దగాపడుతున్న రైతులు

- గిట్టుబాటు ధర కల్పించాలి
- దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని రైతుల వేడుకోలు



ప్రజాశక్తి -చిట్వేలి

ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక దళారుల వ్యవస్థలో రైతులు దగా పడు తూనే ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం రైతులకు కష్టంగా మారుతోంది. దుక్కి దున్ని పొలంలో పంట పెడదామని వచ్చిన రైతును మొదట ఎరువుల దుకాణదారులు ఇష్టాను సారంగా ఎలాంటి పరిశోధన లేనటువంటి, జిల్లాలో ఎక్కడ దొరకనటువంటి పురుగు మందులు రైతుకు మాయమాటలు చెప్పి అతనిపై ప్రయోగం ప్రారంభిస్తారు. అనంతరం ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ ఏదోలా పంటను కాపాడుకొని చివరి దశకు తీసుకొని వచ్చే సమయానికి దళారీ వ్యవస్థాపకులు ప్రత్యక్షమవుతారు. మండ లంలో విస్తారంగా పండించే మామిడి, అరటి, బొప్పా యి మొదలైన అనేక పంటలపై హుకుం విధిస్తారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుం టామని అధికారులు, ప్రజా ప్రతినిధులు చెబుతారే ఆపై ఎటువంటి సహకారం అందిం చరని రైతులు చెబు తున్నారు. ఆరుగాలం కష్టపండి పండించిన పంటకు వచ్చే ఆదాయం కన్నా పెట్టుబడే ఎక్కువ అవుతోందని ఆవేనద వ్యక్తం చేస్తున్నారు. దళారీ వ్యవ స్థను పూర్తిగా నిర్మూలించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించా లని రైతులు కోరుతు న్నారు. లేకుంటే వ్యవసాయాన్నే నమ్ముకొని జీవిస్తున్న తమ జీవితాలు చిధ్రమై పోతాయని, రానున్న రోజుల్లో వ్యవసాయమే కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.వ్యవసాయ అధికారులు రైతులు దగ్గరకు వెళ్లి వారి పొలంలోని మట్టి నమూనాలు తీసుకొని ఏ పంట అనుకూలమో, ఏ ఎరువులు వాడాలో చెప్పే నాథుడే కరువ య్యారు. గతంలో మండల స్థాయి, ఇప్పుడు పంచాయతీ స్థాయిలో కూడా అధికారులు ఉన్నట్టే నటిస్తున్నారు గానీ రైతులకు ప్రయోజ నాలు శూన్యం. మండలంలో పంట పండించే రైతులు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను పరిష్కరించే దిశగా అధికా రులు చర్యలు చేపట్టాలని, వ్యవసాయం కనుమరుగు కాకముందే చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుకుంటున్నారు.

నట్టేట ముంచుతున్నారు



ఎంతో నమ్మకంతో కష్టపడి పండిం చిన పంటకు లాభాలు వస్తాయని ఆశిస్తే, దళారీ వ్యవస్థ వల్ల నష్టాల్లోనే కూరుకు పోతున్నాం. అరటి పంట నష్టాల ఊబిలోకి నెట్టుతోంది. గతంలో అరటి పంట పండించే సమయంలో ప్రకృతి అనుకూలిస్తే కాసులు పంట వచ్చేది. పుట్టగొడు గుల్లాగా పుట్టుకొచ్చిన దళా రులు రైతును నట్టేట ముంచుతున్నారు. దళారీ వ్యవ స్థను అధికారులు నిర్మూలించాలి.

శ్రీనివాసరాజు, అరటిరైతు,బట్టువారిపల్లి

శ్రమకు తగ్గ ఫలితం లేదు



గత ఎనిమిది సంవత్సరాలుగా బొప్పాయి సాగు చేస్తు న్నాను. పంట చేతికి రాకమునుపు బొప్పాయి టన్ను 15వేలు అంటా రు. పంట చేతికి వచ్చేసరికి ఎనిమిది రూపా యలు, తొమ్మిది రూపాయలు అంటూ దళారీ వ్యవస్థతో గిట్టుబాటు ధర రావడం లేదు. కౌలుకు తీసుకున్న పొలం అన్ని ఖర్చులు పోనూ శ్రమ తప్ప లాభం లేకుండా పోయింది. ఏ పని చేతకాక వ్యవసాయాన్నే నమ్ముకొని జీవిస్తున్నాం. పండిం చిన పంటకు ఆశించిన ఫలితం వస్తుందని నుకుం టే దళారీ వ్యవస్థతో కలగానే మిగిలి పోతోంది.

-సుబ్బయ్య, బొప్పాయి రైతు, చిట్వేలి

వయోజనులకు బిసిజి టీకా తప్పనిసరి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

బిసిజి టీకాతో క్షయ వ్యాధిని అరికట్టవచ్చని వయోజనులు బిసిజి టీకాను తప్పని సరిగా వేయించుకోవాలని టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు నిమ్మనపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ ప్రత్యూష పర్యవేక్షణలో మంగళవారం మండలంలోని సైదాపేట, బాలినాయన పల్లె లోని ప్రజలకు, వయోజనులకు బిసిజి టీకా ప్రాముఖ్యత, సికెల్ సెల్ అనిమియా పై ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించినట్లు తెలిపారు. క్షయవ్యాధి లేని సమాజం కొరకే వయోజనులకు బిసిజి టీకా ప్రభుత్వం వేస్తోందని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో తిరుగుతూ, ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ క్షయ వ్యాధి నివారణకు బిసిజి టీకా వేయడం జరుగు తోందన్నారు. ఇకపై ప్రతీ సోమ, గురువారాల్లో క్షయ వ్యాధి రాకుండా ఆరోగ్య కేంద్రాల్లో టీకా వేస్తారని అన్నారు. 60 ఏళ్ల పైబడిన పెద్దలు, షుగర్ వ్యాధి గ్రస్తులు, ధూమపానం సేవించేవారు, టిబి జబ్బు వచ్చి తగ్గిపోయి బాగైన వారికి, టిబి రోగి సన్నిహితులకు, ఎత్తుకు తగ్గ బరువులో 18 కిలోలు కంటే తక్కువ ఉన్న వారు బిసిజి టీకా తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు దేవేంద్ర, ఎల్‌హెచ్‌పి అలివేలు, పాల్గొన్నారు.



బిసిజి టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరగాలి:డిపిఒ



మాట్లాడుతున్న డిపిఒ ఎన్‌హెచ్‌ఎం ఈశ్వర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరిగేలా ప్రతి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు విధినిర్వహణలోనిర్లక్ష్యం వహించ కూడదని డిపిఒ ఎన్.హెచ్.ఎం ఈశ్వర్ పేర్కొన్నారు. ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం ఆయన విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత, అనీమియాతో బాధపడే వారి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించి మంచి వైద్య సేవలందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో సందర్శించి గ్రామంలో గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి నివేదికలు అందించాలని తెలిపారు. ముఖ్యంగా అంగన్వాడీ పరిధిలో గల గర్భిణులు, బాలింతల వివరాలను ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చి వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు రక్తహీనత లోపంతో మృతిచెందే అవకాశం లేకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు పూర్తిస్థాయిలో వినియోగించుకొనేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పు చేయించుకోవాలని మొదటి కాన్పులో రూ.6వేలు, రెండవ కాన్పులు ఆడబిడ్డ పుడితే రూ.5వేలు ప్రభుత్వం సాయం అందిస్తుందని చెప్పారు. ఒకవేళ బాలింతలకు బ్యాంక్ అకౌంటు లేనిపక్షంలో ఎఎన్ఎంలు పోస్టాఫీస్‌లో ఎన్‌పిసిఐ అకౌంట్‌ను ఒపెన్ చేయిస్తారని, ప్రసవమైన తర్వాత ఆస్పత్రిలో ఎన్రోల్ చేసిన తర్వాత జననీ సురక్ష యోజన కింద రూరల్‌లో ఉన్నవారికి వెయ్యి రూపాయలు, అర్బన్ లో ఉన్న వారికి రూ.600 లు అందిస్తారని అన్నారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో ప్రయివేట్ ఆస్పత్రికి వెళితే ఆరోగ్యశ్రీ ఉన్న ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలని తెలిపారు. సాధారణంగా ప్రయివేట్ ఆస్పత్రులలో 90శాతం సిజరిన్ ఆపరేషన్లు చేస్తారని, ప్రభుత్వ ఆస్పత్రులలో సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులనే చేస్తారని అన్నారు. కార్యక్రమంలో డిపిహెచ్‌ఎన్ఒ సుగుణ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

వ్యవసాయ సాంకేతిక విద్యతో ఉపాధి అవకాశాలు

ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రాజేష్

ప్రజాశక్తి-కలికిరి



వ్యవసాయ సాంకేతిక విద్యతోనే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పాలిటెక్నిక్ కోర్సులు నాలుగు రకాలు ఉంటాయని తెలిపారు.పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్, పాలిటెక్నికల్ ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్, పాలిటెక్నికల్ సీడ్ టెక్నాలజీ, పాలిటెక్నికల్ ఇన్ ఆర్గానిక్ ఫార్మింగ్ ఈ కోర్సులు చదవడానికి పది పాస్ అయిన విద్యార్థులు ఎన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఆన్‌లైన్ ద్వారా జూన్ 20న లోపల దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కౌన్సిలింగ్ ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ కాలేజీలకు కౌన్సిలింగ్ ద్వారా సీట్లు కేటాయింపు జరుగుతాయని తెలిపారు. కలికిరి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ రెండు సంవత్సరాల కోర్సులో 34 అగ్రికల్చర్ ఇంజినీరింగ్ సీట్లు, మూడు సంవత్సరాలు పాలిటెక్నిక్‌లో కోర్సులో 30 సీట్లు ఉంటాయని తెలిపారు. ఈ కోర్సులు పూర్తి అయిన తర్వాత అగ్రిసెట్ ద్వారా డిప్లొమా ఇన్ బిఎస్‌సి చదవడానికి, బిటెక్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ కోర్స్‌కు ఉచితంగా అగ్రిసెట్ కోచింగ్ కూడా ఇవ్వబుతుందని అన్నారు. ఎజి బిఎస్‌సి యూనివర్సిటీ కాలేజీలు 17 ఉన్నాయని అగ్రిసెట్ రాసే విద్యార్థులు ద్వితీయ సంవత్సరం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. కామన్ డిగ్రీ జనరల్ డిగ్రీ కూడా చదు వుకునే అవకాశం ఉందని తెలిపారు. చదువు పూర్తయిన తర్వాత ఎఇఒ, విఐఎ, సీడ్స్ కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్ వంటి ప్రయివేట్ ఉద్యోగాలు లభిస్తా యని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొనిఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు.



వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం

తాగునీటి సమస్యను పరిష్కరించరూ..!

ప్రజాశక్తి-ములకలచెరువు

తాగునీటి సమస్య ఉందని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానిక కదిరి రోడ్డులో గల మహిళలు పేర్కొన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద కాళీ బిందెలతో నిరసన తెలిపారు. అనంతరం ఇఒఆర్‌డికి వినతిపత్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడు తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యను పరిష్కారం ఎన్నోసార్లు పంచాయతీ అధికారులకు, ఎంపిడిఒ దృష్టికి తీసుకెళ్లినా ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యహరి స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు ఎప్పుడు వస్తాయో తెలియక ఇంటి దగ్గర ఉండాల్సి వస్తోందని అన్నారు. ఇప్పటికైనా స్పందించి తాగు నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. అలా చేయని పక్షంలో కాలి బిందెలతో జాతీయ రహదారిపై ధర్నా చేపడతామని తెలి పారు. కార్యక్ర మంలో సుబ్బమ్మ, అనసూయమ్మ, రంగమ్మ, శివమ్మ, రత్నమ్మ, కుమారి లక్ష్మి కళావతి, రమాదేవి పాల్గొ న్నారు.



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు



అధికారులకు సూచనలు అందిస్తున్న ఎంపిడిఒ రామక్రిష్ణ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలికిరి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ రామకృష్ణ మండలస్థాయి అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పారిశుధ్యం, తాగునీటి సౌకర్యంపై పంచాయతీ కార్యదర్శులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని పంచాయతీలలో పారిశుధ్యంపై దృష్టి సాధించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని అన్నారు. దోమలు ప్రబలకుండా ఫ్లోరినేషన్ చేయాలని, డ్రైయినేజీ కాలువలు పరిశుభ్రం చేయాలని, గ్రామాల్లో తాగునీటి వాటర్ ట్యాంకులను 15 రోజులకు ఓసారి బ్లీచింగ్‌తో శుభ్రం చేయాలని, అవసరం ఉన్నచోట తాగునీటి నాణ్యతను తనిఖీ చేసి క్లోరినేషన్ పర్సంటేజ్ చూడాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయం చేసుకొని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకునేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇఒఆర్ డి పరుశురాం, పంచాయతీ సెక్రెటరీలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేసి ఆదుకోండి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

కోర్టు ఆదేశాలు కూడా భేఖాతరు చేస్తూ భూఆక్రమణకు పాల్పడిన ఘటన రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలంలో చోటు చేసుకుంది. భూ ఆక్రమణకు గురైన లక్ష్మీ జోత్స్న తండ్రి మాజీ సైనికులు వెంకటరామరాజు మాట్లాడుతూ చెన్నరాజుపోడు పంచాయతీ సర్వేనెంబర్ 956/12001లో 5.33 ఎకరాల భూమిని చెన్నరాజుపోడుకు చెందిన గంగరాజు, రమేష్‌వర్మ వద్ద నుంచి కోడూరు పట్టణంకు చెందిన దాసరి రాజు లక్ష్మీజోత్స్న 13.11.2001లో కొనుగోలు చేసి పుల్లంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకున్నామని,వై కోట సిండికేట్ బ్యాంకులో రూ.40వేలు రుణం తీసుకొని మామిడి, టేకు మొక్కలు నాటామని, 2011లో బోరు ఏర్పాటు చేసుకుని విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు. చిత్తూరుకు చెందిన శశికాంత్ అనే వ్యక్తి లక్ష్మీ జ్యోత్స్న భూమికి పక్కనే ఉన్న 4.6 ఎకరాలను కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నారని, తన కుమార్తె లక్ష్మీ జ్యోత్స్న కు చెందిన 5.33 ఎకరాల భూమిని ఆక్రమించారని,ఎమ్మార్వో,కలెక్టర్ కు ఆక్రమణపై విన్నపాలు చేశారు.ఇది సివిల్ పంచాయతీ కాబట్టి కోర్టులో వేసుకోవాలి అధికారులు సూచించగా రాజంపేట కోర్టును ఆశ్రయించామన్నారు. కోర్టులో లక్ష్మీ జ్యోత్స్నాకు అనుకూలంగా తీర్పు వచ్చిందని రాజంపేట కోర్టు ఆదేశాల మేరకు కోడూరు కోర్టు వారు సిబ్బందితో చెన్నరాజుపోడు దగ్గర ఉన్న మామిడి తోటకు వద్దకు వచ్చి దండోరా వేసి, బోర్డు ఏర్పాటు చేసి సదరు తోటను స్వాధీనపరిచనట్లు తెలిపారు. కోడూరు మండలానికి చెందిన వీరేంద్ర ప్రసాద్ అనే వ్యక్తి తోట ముందు భాగంలో ఉన్న గేటు బీగాలు పగలగొట్టి మామిడికాయలను దొంగతనం చేశాడని.ఈ విషయం తెలుసుకున్న తోట యజమాని లక్ష్మీ జ్యోత్స్న ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణదారుడు తోట లోపలికి వెళ్లకుండా అడ్డుకుంటూ వస్తున్నాడని ఈ మేరకు రాజంపేట డిఎస్‌పి, ఎస్ఐ, సిఐయులకు విన్నవించుకున్నామని అన్నారు.లక్ష్మీజ్యోత్స్నకు సర్వహక్కులు కలిగిన భూమిలోకి పంపకుండా అడ్డుకుంటున్నారని,అ ధికారులు తమకు తగిన న్యాయం చేయాలని వేడుకున్నారు.

రేపు వారపు సంత, డైలీ మార్కెట్ వేలం

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని మొలకలచెరువు గ్రామపంచాయతీ పరిధిలో గల వారపుసంత, డైలీ మార్కెట్ వేలంపాటను ఈనెల 27న పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం తెలిపారు. వేలంపాటలో పాల్గొన్న దల్చినవారు పంచాయతీ నిర్ణయించిన డిపాజిట్‌ను ముందస్తుగా చెల్లించి పాల్గొనాలని తెలిపారు. వారపు సంత రూ.1.50 లక్షలు, డైలీ మార్కెట్‌కు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు.

నారా లోకేష్‌ను కలిసిన కల్లూరి రామ్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-వీరబల్లి

విజయవాడ వెలగపూడిలో ఉన్న సచివాలయంలో మంగళవారం మంత్రి నారా లోకేష్, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి లను వీరబల్లి సొసైటీ అధ్యక్షుడు కల్లూరి రామ్మోహన్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి నారాలోకేష్ కు శాలువా కప్పి, పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానిం చారు.

లోకేష్‌తో కెకె..

చిట్వేలి: అమరావతి సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌ను, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు, మండల టిడిపి అధ్యక్షులు, యువగళం రూట్ మ్యాప్ కో-ఆర్డినేటర్ కెకె చౌదరి మంత్రి నారా లోకేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

క్రైం కార్నర్

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-పీలేరు

ద్విచక్ర వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన పీలేరు పట్టణ శివారులోని చిత్తూరు రోడ్డులో చోటు చేసుకుంది. బంధువుల కథనం మేరకు సుండుపల్లెకు చెందిన రెడ్డమ్మ తన తమ్ముడితో కలిసి పీలేరు - చిత్తూరు మార్గంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల విద్యాలయంలో చదువుకుంటున్న తన కుమార్తెను కలసి తాను తెచ్చిన విద్యాసాయగ్రి అందించిందని అన్నారు. తిరిగి రోడ్డు దాటే క్రమంలో చిత్తూరు నుంచి పీలేరు వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఆమెను ఢీకొని తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. బాధితురాలిని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించి, అత్యవసర చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి పంపారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి 108 వాహనంలో తిరుపతికి వెళ్లే క్రమంలో ఆస్పత్రి సమీపంలోనే ఆమె మృతి చెందినట్లు బంధువులు చెప్పారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళపై దాడి : కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని బోరెడ్డిగారిపల్లి పంచాయతీ ఈడిగ పల్లెలో షేక్ సహిరున్‌పై మరిది పక్రుద్దీన్, అతని భార్య ఆశ దాడి చేసినట్లు ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సహిరున్ ఇంటి ఎదుట ఏదో మంత్రాలు చదివి వాటిని ఇంటి ముందర పూడ్చారని షేక్ సాహిరున్ శనివారం ఉదయం తిడుతూ ఉండగా రోజు ఇలా ఎందుకు తిడుతున్నావని మంగళవారం మరిది ఫక్రుద్దీన్ అతని భార్య ఆశా వెళ్లి ఆమెపై దాడి చేయగా గాయపడడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-గాలివేడు

మండలంలోని చీమలచెరువుపల్లి పంచాయతీ ఎగువపల్లికి చెందిన కాల్వపల్లి ఎర్రంరెడ్డి(75) మన స్థాపంతో కాలికి విద్యుత్ వైర్ కట్టుకొని దాని ఒక రాయి కట్టి మెయిన్ సప్లై పైన రాయి వేయడంతో విద్యుత్ తీగ తన మీదపడి అతడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారని, ఒక కుమారుడు నూడివీడు, రెండో కుమారుడు గాలివీడు , మూడో కుమారుడు తిరుపతిలో నివాసం ఉన్నారని తెలిపారు. మృతుడికి ఇద్దరు భార్య ఉన్నారని ఇద్దరు గతంలో మృతి చెందారని తెలిపారు. రెండో భార్య సమాధి దగ్గరికి వెళ్లి ఇంటి వచ్చాడని, కుమారుడు తండ్రికి భోజనం పెట్టకపోవడంతో మనస్థాపానికి గురైన ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం లక్కిరెడ్డి పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.